కథ

# తుమ్మెద మనసు

-పొత్తూరి రాజేంద్ర ప్రసాద్ వర్మ



"**మీ**రే కదూ మోహన్!" అంటూ వచ్చిందా అమ్మాయి. పొందికైన అందం, చక్కని పర్సనాలిటీ. ఒకసారి చూస్తే మళ్ళీ చూడాలనిపిస్తుంది.



## నేను పెళ్లికూతురుని కాను!

'**బా**బోయ్! నాకు పెళ్లి అవుతోందని అంతా రూమర్స్ పుట్టించారు. నాకు పెళ్లి కావడంలేదు' అంటూ వాపోయింది. కరిష్మా ఈ స్టేట్మెంట్ ఎందుకిచ్చిందా అనుకుంటుంటే తెలిసిందేమిటంటే, దీపక్ శివదాసాని తీస్తున్న 'యే రాస్తే హై ప్యార్ కే' అనే సినిమాకి తీసుకున్న ఎడ్వాన్స్ తిరిగిచ్చేసింది. సాజిద్ నాడియావాలా సినిమా 'హర్ దిల్ జో ప్యార్ కరేగా'ని వదులుకుంది. అక్కడితో ఆగలా! 'ఫిజ' అనే ఖాలిద్ మహమ్మద్ తీస్తున్న చిత్రాన్ని కూడా తిరస్కరించింది. 'ఔనంటే కాదనిలే, 'కాదంటే ఔననిలే' అనికదా సినీ భాష్యం. మరి ఇన్ని సినిమాలు తిరస్కరించిందంటే అంతరార్థం పెళ్ళి తతంగానికే కదా! అంటూ బాలీవుడ్ ప్రముఖులు ఒకటే ఇదైపోతున్నారుట.

''**మీ** పేరు?'' అడిగాడు మోహన్.

''గిరిజ!'' అని మోహన్ కళ్ళల్లోకి చూసింది. కళ్ళలో ఏదో అయస్కాంతం, ఆకర్షణ అతడ్ని చుట్టుముట్టాయి.

''మీ పక్కాఫీసులోనే నేనూ పని చేస్తున్నాను. మీ గురించి నాకు తెలుసు!'' అంది.

''ఏం కావాలి?''

''మీతో మాట్లాడాలి. రేపు సాయంత్రం బీచ్‌కి రాగలరా?'' వీణ మీటింది.

''తప్పకుండా. సాయంత్రం ఆరు గంటలకల్లా లైట్‌హౌస్ దగ్గరికి వస్తాను!'' అన్నాడు. ఎందుకని గాని, ఏం మాట్లాడతారని గాని ఆమెని అడగలేకపోయాడు.

ఎంత తొందరగా వచ్చిందో అంతలోనే మాయం అయిపోయింది గిరిజ.

గిరిజ వెళ్ళిపోయినా మనసులో ఆమె రూపం చెదిరిపోలేదు. లంచ్ బాక్స్ విప్పినా ఏమీ తినాలనిపించలేదు.

''ఏరా మోహన్! ఆకలి వేయడం లేదా?'' అడిగాడు కొలీగ్ శ్రీను.

అప్పుడు ఈ లోకంలోకి ఊడిపడ్డాడు.

''పెళ్ళి చూపులకి వెళ్ళి వచ్చిన దగ్గర నుంచి పరధ్యానం ఎక్కువైపోయింది!'' శ్రీను లాక్కువెళ్ళడంతో ఏదో లంచ్ కానిచ్చేశాడు.

పెళ్ళి చూపులు... పెళ్ళి చూపులు...

వారం క్రితం విజయనగరంలో తాను చూసిన దేవి గుర్తుకు వచ్చింది మోహన్‌కి. 'దేవికూడా అందగత్తే. మరి గిరిజ ఎందుకింత సంచలనం కలిగిస్తోంది?' మనసులోనే మదనపడ్డాడు.

ఎప్పుడు గిరిజని కలుసుకుంటామా? ఏం మాట్లాడుతుంది తనతో... తను ఏం మాట్లాడాలి? వంటి విషయాలు గిలిగింతలు పెట్టాయి.

ఆ మర్నాడు.

సాయంత్రం స్నానం చేసి నీటుగా టక్‌చేసుకుని తయారయ్యాడు. షూ వేసుకుంటుండగా - ''బాబూ! విజయనగరం వాళ్ళ సంబంధం ఏం చేద్దాంరా? రేపుగాని, ఎల్లుండిగాని లెటర్ రాయమని నాన్న గారితో చెబుతాను!'' అమ్మ చెబుతున్న మాటలు పట్టించుకోలేదు.

''నీ ఇష్టం!'' మరో మాటకి అవకాశం లేకుండా బీచ్‌వైపు స్కూటర్‌ని పోనిచ్చాడు.

అనుకున్నట్టుగానే గిరిజ ఎదురు చూస్తోంది.

నవ్వుతూ విష్ చేశాడు.

''రండి!'' అంటూ ఇసుకలోకి దారితీసింది.

ఆమె వెనుక మోహన్ అనుసరించాడు.

ఇసుకలో ఇద్దరూ కూర్చున్న తర్వాత -

''రోజూ ఆఫీసుకి వెళ్ళేటప్పుడు మిమ్మల్ని చూస్తుంటాను. మీరంటే ఇష్టం ఏర్పడింది. అందుకే మాట్లాడాలని పిల్చాను!'' నెమ్మదిగా తలొంచుకుని అంది గిరిజ.

ఒక్కసారి మోహన్ గుండె జల్లుమంది.

అందమైన అమ్మాయి.. తన చూపులకి ఎంతో నచ్చినదీ... తనంటే ఇష్టమని చెప్పడంతో మోహన్ గుండె వేగం కాస్త పెరిగింది.

''చాలా థేంక్సండీ! మీరు కూడా నాకు ఎంతో నచ్చారు!'' అన్నాడు.

''నా ఆఫీసు అయిపోయిన తర్వాత ఎంతో బోర్ ఫీలవుతుంటాను. వంటరిని కదా?'' వంటరి అన్న పదాన్ని వత్తి పలుకుతూ అంది గిరిజ.

''మీరు వంటరిగా ఉంటున్నారా?''

''అవును. అమ్మ మాత్రం ఉంది. అదీ బొంబాయిలో ఉన్న మా అన్నయ్య దగ్గర!''

''ఎక్కడుంటున్నారు?''

''సీతమ్మదార జంక్షన్‌లో. మా ఇంటి మేడ మీంచి చూస్తే చుట్టూ ఎంతో బాగుంటుంది. అందుకే అద్దె ఎక్కువైనా ఒక్క దానికే ఇల్లు పెద్దదైనా అక్కడే ఉంటున్నాను-'' అంది.

అరగంట మాట్లాడుకున్న తర్వాత ఇసుకలో ఆమె దగ్గరికి రెండు అంగుళాలు జరిగాడు. దూరంగా ఉన్న అయిస్‌క్రీంని పిల్చికొని అందించాడు. అందించినప్పుడు కావాలని చేతివేళ్ళు తగిలించాడు. తింటున్నప్పుడు అయిస్‌క్రీం నురుగ ఆమె పైటమీద పడినప్పుడు రుమాలుతో స్వయంగా తుడిచాడు.

అన్నింటికీ గిరిజలో మౌనమే. ప్రతిఘటన లేదు.

వెళుతున్నప్పుడు అడిగింది-''మోహన్‌గారూ! నేనంటే మీకిష్టమేనా?'' అని.

''మీరంటే ఎంతో ఇష్టం ఏర్పడిపోయింది. మీతో కలిసి నడవడం.. మీ పక్కన కూర్చోవడం... మీతో గంటల తరబడి మాట్లాడటం ఇంకా ఇష్టం!'' చెప్పుకుపోతున్నాడు.

''మళ్ళీ ఎప్పుడు కలుద్దాం!''

''మీరెప్పుడంటే అప్పుడే. మీతో గంటలు కూడా నిమిషాల్లా గడిచిపోతున్నాయి!''

''రేపు మా ఇంటికి రాగలరా?''

''ష్యూర్... ష్యూర్.. తప్పకుండా వస్తాను. మీలాంటి అందమైన అమ్మాయి.. నాకు నచ్చిన అమ్మాయి పిలిస్తే కాదనగలనా?''

''ఎందుకని అడగరేం?''

''ఎందుకన్నది నాకు అవసరంలేదు. రమ్మన్నది మీరు గాబట్టి తప్పకుండా వస్తాను!''

''రేపు నా బర్త్‌డే. మీకు విందు భోజనం.'' 'విందు' అన్న పదాన్ని వత్తి పలుకుతూ తమాషాగా కళ్ళు తిప్పుతూ చెప్పింది గిరిజ.

మోహన్ నరాలు జివ్వుమన్నాయి.

○○○

''విజయనగరం వాళ్ళ సంబంధం ఖరారు చేస్తూ నాన్నగారు రాసిన ఉత్తరానికి ముహూర్తాలు పెట్టించుకోవడానికి మరోసారి కలవమని రాశారట

-'' అమ్మ చెప్పింది మోహన్‌తో.

'సంబంధం' మాట అనగానే మోహన్‌కి తనకి కాబోయే భార్య గుర్తుకు వచ్చింది. పచ్చని ఛాయతో గులాబీల అందాన్నంతా ఏరికూర్చినట్లుండే దేవితో మొదలు కాబోయే తన భావి జీవితం మోహన్ కళ్ళ ముందు మెదిలింది. అందుకే సంసార పక్షంగా ఉండే దేవిని పెళ్ళి చూపుల్లో చూసిన వెంటనే పెళ్ళికి అంగీకారం చెప్పేశాడు.

ఇప్పుడు అనుకోని పరిస్థితుల్లో గిరిజ పరిచయమైంది.

అదీ ఒకందుకు మంచిదే.

పెళ్ళికి ముందు ఏదైనా ఎఫైర్ ఉండాలని, అనుభవం సంపాదించాలని చాలా మంది చెప్పే మాటలు గిరిజతో తీర్చుకోవాలని మోహన్‌లో ఆలోచన మెదలింది.

గిరిజ మొదటి పరిచయంతోనే ఆమె కూడా జీవితాన్ని తేలిగ్గా తీసుకునే అమ్మాయిలా అన్పించింది. అందుకే ఆమె పరిచయం మోహన్‌లో రకరకాల ఆలోచనలు రేపాయి. ఆమె ఆహ్వానం ఆకర్షణీయంగా అన్పించింది.

సాయంత్రం సీతమ్మధారలో గిరిజ ఇంటిని వెతకడానికి మోహన్ స్కూటర్ మీద బయలుదేరాడు.

సులభంగానే గుర్తించగలిగాడు.

ఇంట్లోకి సాదరంగా ఆహ్వానించింది గిరిజ.

పాల నురుగులాంటి చీరలో ఆమె ఎంతో అందంగా ఉంది. తెల్లటి జాకెట్టులోంచి బ్రా స్పష్టంగా కన్పించింది. ఆమె కళ్ళు మత్తుగా ఉన్నట్టు అన్పించాయి.

''మీ కోసమే చూస్తున్నాను. వస్తారా రారా అని సందేహం... ఆఖరికి వచ్చేశారు!'' అంది.

''మీరు రమ్మన్న తర్వాత రాకుండా ఉండగలనా? అదీకాక 'విందు భోజనం అన్నారు కదా? మరి ఆగలేకపోయాను...'' మోహన్ మాటల్లో కోరిక.


గిరిజ జ్యూస్ తీసుకు వచ్చి ఇచ్చింది.

''మీరు ఈ చీరలో ఎంతో అందంగా ఉన్నారు. కొంత మంది ఆడవాళ్ళకి కళ్ళల్లోనూ... నవ్వులోనూ ... పెదవి విరుపులోనూ అందం కన్పిస్తుంది. కానీ మీలో టోటల్‌గా అందం కన్పిస్తోంది!''

''నిజంగా నేను అందంగా ఉంటానా?''

''ముమ్మాటికీ నిజం. మీ అందం మగవాళ్ళని పిచ్చెక్కిస్తుంది. మీ మాటలు మత్తెక్కిస్తాయి!''

చిన్నగా నవ్వింది గిరిజ.




''ఎవరూ లేరా ఇంటిలో-''

''మీకు చెప్పాను కదా? వంటరిదాన్నని, పక్కింటి పిన్నిగారు అప్పుడప్పుడు తోడుగా ఉంటుంటారు. ఈ రోజు ఆమె సినిమాకి వెళ్ళింది!''

''అయితే మనకి పూర్తి ఏకాంతమన్నమాట!''

''రండి.. బెడ్‌రూం చూద్దురు గాని!'' గిరిజ దారితీస్తే ఆమెని అనుసరించాడు మోహన్.

గోడలకి తైలవర్ణ చిత్రాలు అందంగా ఉన్నాయి. డబుల్‌కాట్ బెడ్ 'అదృష్టవంతులకే ఆహ్వానం' అన్నట్టు ఉంది.

గిరిజ మంచం మీద కూర్చుంది.

మోహన్ మనసులో రకరకాల కోరికలు మెదులుతున్నాయి. గిరిజకి తన మనసులో కోరిక చెప్పాలా వద్దా అని సందిగ్ధ పడ్డాడు.

''ఏమని ఆలోచిస్తున్నారు? మీకాబోయే భార్య గురించా?''

గతుక్కుమన్నాడు మోహన్ - ''ఇప్పుడు ఆమె సంగతి ఎందుకు? ఇప్పుడీ క్షణంలో అన్నీ నువ్వే -'' అన్నాడు. తన పెళ్ళి గురించి గిరిజకు ఎలా తెల్సా అన్న ఆలోచన రానే రాలేదు.

మోహన్ గిరిజ పక్కకి చేరాడు. భుజం మీద చేతులు వేసి ముద్దు పెట్టుకోవడానికి ముందుకు వంగాడు. పెదాలు అదురుతున్నాయి.

''గిరిజా...గిరిజా..'' ఎవరో తలుపులు కొడుతున్న చప్పుడికి ఈ లోకంలోకి వచ్చాడు మోహన్. కాస్త తేరుకుని ''ఎవరు? ... పిలుస్తున్నదెవరు?'' అడిగాడు.

గబుక్కున గిరిజ పరుగులాంటి నడకతో తలుపు తెరిచింది - ''నువ్వా! ఆలస్యమైందేం?'' అని ముందు గదిలో కూర్చోబెట్టింది.

బెడ్ రూంలో మోహన్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా అయిపోయింది. ముందు గదిలో అయిదు నిమిషాలు గుసగుసలు అయిన తర్వాత - ''మోహన్ ... ఇటు రండి!'' పిల్చింది గిరిజ.

బెదురుగా వచ్చాడు మోహన్.

''ఇతను మోహన్. ఈ మధ్యే పరిచయం అయ్యారు! నన్ను ఎంతగానో ఇష్టపడ్డారు!'' పరిచయం చేసింది గిరిజ.

వచ్చిన అమ్మాయి వైపు నమస్కరిస్తూ మోహన్ ఎత్తిన చేతులు అలాగే ఉండిపోయాయి.

ఆమె దేవి.

OOO

''మగవాళ్ళ మనసు మీద నాకు చాలా నమ్మకం. నేను నచ్చానని చెప్పిన మీ మీద కూడా నాకు అలాగే ఉండేది. నా మాటల్ని నా ఫ్రెండ్ గిరిజ తీసి పారేసింది. ఆఖరికి మీ మీదే మా ప్రయోగం చేశాం. నన్ను పెళ్ళి చేసుకోవాలని సిద్ధపడిన మీరు ఏ పరిచయం లేని గిరిజ వెంట అంతలా పడ్డారంటే మీ 'మనసు'ని అర్థం చేసుకోగలను. మీలాంటి వారి మీద గిరిజ అభిప్రాయాన్ని నిజం చేశారు. ఆమె నా ఫ్రెండు గాబట్టి, ఆడింది నాటకం గాబట్టి సరిపోయింది. అందుకే మిమ్మల్ని పెళ్ళి చేసుకోవడం లేదని మా వాళ్ళకి చెప్పేశాను. గుడ్ బై - దేవి.''

పోస్టులో వచ్చిన ఉత్తరాన్ని పట్టుకుని బోరుమన్నాడు మోహన్.